విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, పేదల పక్షపాతిగా పేరెన్నిక గన్న ప్రభుత్వం తమదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచలం మండలం కాకుటూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన మంత్రి కాకాణి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న వైనం తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో సమస్యలు తెలుసు కుంటూ,చిన్న చిన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్నామన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం తూర్పు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నేలపాటి అజయ్ (20) సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారం కొండాపురం పోలీసులకు తెలపడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొండాపురం ఎస్సై ఖాజావలి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నేలపాటి అజయ్ నెల్లూరు ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. వారి తల్లిదండ్రులు వృత్తిరీత్యా హైదరాబాద్ వెళ్లారు అజయ్ సచివాలయంలో విద్యా దీవెన కోసం వేలిముద్ర వేయాలన్న ఉద్దేశంతో రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చారు అజయ్ గత నాలుగు రోజులుగా నలతగా ఉన్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం అజయ్ వారి స్నేహితులకు మెసేజ్ కూడా పంపినట్లు ఎస్సై తెలిపారు.

వరద బాధితుల భోజనం నిధులు ఆరగింత కథ కంచికేనా!

-సుమారు రూ.4 కోట్లకు లెక్కల్లేవ్ - అడ్వాన్స్ కింద సింహ భాగం నిధులు ఎంహెచ్ఓ కే..
-లెక్కలు చెప్పాలని ఏసిబి నుంచి తాఖీదు -పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

--ప్రకృతి వైపరీత్యాలు నెల్లూరు కార్పొరేషన్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. వరద బాధితులను ఆదుకో వాలని వారి ఆకలి తీర్చాలని ప్రభుత్వం భావించి విడుదల చేసే నిధులను సైతం బొక్కేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు ఆరగిస్తున్న నిధులు వందలో వేలో కాదండోయ్.. కోట్లలోనే ఆరగింపు.. కుక్కలు పందులు పేరు చెప్పి కాసులు పిండుకుంటున్న కార్పొరేషన్ అధికారులు చివరకు వరద బాధితుల ఆకలిని కూడా సొమ్ము చేసుకున్నారు. వరద బాధితులకు ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఆరగించిన అధికారుల కథేందో చూద్దాం..

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): గతేడాది నవంబర్లో నెల్లూరు నగరాన్ని వరదలు ముంచెత్తాయి. పెన్నా పరివాహక ప్రాంతాల్లో ఉన్న కాలనీలు నివాస గృహాలు నీటిలో మునిగిపోయాయి. ఆయా ప్రాంతాల్లో ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. వీరిని ప్రభుత్వం పునరావాస కేంద్రాలకు తరలించింది. అక్కడ వారికి భోజనం ఏర్పాట్లు చేశారు. వరద బాధితులకు నగరంలో దాతలు యధాశక్తి ఆకలి తీర్చారు. ప్రభుత్వం కూడా వరద బాధితుల ఆకలి తీర్చేందుకు నిధులు విడుదల చేసింది. సుమారు రూ.4.25 కోట్లు వరద బాధితులకు భోజన ఏర్పాట్లు చేసేందుకు నిధులు విడుదల చేసింది.

భోజనం నిధులపై కన్ను..

ఎవరు లెక్కలు అడగని వరద నిధులపై అప్పట్లో అధికారుల కన్ను పడింది. సాధారణంగా ఎమర్జెన్సీ నిధులు అధికారుల పేరుతో చెక్కులు ఇస్తుంటారు. వీటికి లెక్క పక్క ఉండదు. తిన్నోడికి తిన్నంత.. ఈ నేపథ్యంలో ఇద్దరు అధికారులకు కోట్ల రూపాయలు నిధులు చేతికి ఇచ్చారు. ఒక అధికారికి రెండు కోట్ల రూపాయల నగదు చేతికి ఇచ్చి భోజనం ఏర్పాట్లు , వరద బాధితుల ఇతర అవసరాలు తీర్చమన్నారు. అప్పట్లో నగర

పాలక సంస్థ ఎంహెచ్ఓ కు రూ.1.97 కోట్లు చెక్కుల రూపంలో ఆయనకు ఇచ్చారు. ఈ నిధులు ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారు. భోజనాలు అంద జేసిన హెూటళ్లకు ఎం తెం త బిల్లులు చెల్లిం చారు అనేది ఇంతవరకు లెక్క తేలలేదు. వారికి నిధులు అందజేసి సుమారు ఏడాది కాలం కావస్తోంది..

ఏసీబీ నుంచి తాఖీదులు

నిధులు పక్కదోవ పట్టాయని ఓ వ్యక్తి ఏసీబీ డీజీకి ఫిర్యాదు చేశారు. దాంతో నెల్లూరు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి వరద నిధుల లెక్కలు చెప్పాలని ఈ ఏడాది ఏప్రిల్ 28వ తేదీన నెల్లూరు కార్పొరేషన్ కు తాఖీదులు పంపారు. ఏసీబీ నుంచి తాఖీదులు అంది ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు నెల్లూరు కార్పొరేషన్ అధికారులు స్పందించలేదు. ఎవరైతే మాకేంటి అని వారు లెక్కలు చెప్పకుండా తప్పించుకుంటున్నారు.

కలెక్టర్ దృష్టి సారిస్తే..

వరద బాధితులకు భోజనం సరఫరా నిధులు పక్కదారిపై కలెక్టర్ దృష్టి సారించాల్సి ఉంది. ఈ నిధులు ఏమయ్యాయి.. ఎవరెవరికి ఎంత బిల్లులు చెల్లించారు అనే విషయమై కలెక్టర్ నిష్పక్షపాతంగా విచారణ నిర్వహిస్తే భోజనం భోక్తల చీకటి బాగోతం వెలుగు చూసే అవకాశం ఉంది.

విచారణ చేస్తాం: కమిషనర్ హరిత

వరద బాధితులకు భోజనం సరఫరా చేసేందుకు ఇచ్చిన నిధులు పక్కదారి పట్టిన వైనంపై విచారణ నిర్వహిస్తామని కమిషనర్ హరిత తెలిపారు. నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

- కలెక్టర్ చక్రధర్‌బాబు,
జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం అహర్నిశలు కృషిచేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరవలేనివని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని కలెక్టర్ చక్రధర్‌బాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణ మ్మ అన్నారు. మంగళ వారం ఉదయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని శ్రీ వెంకటేశ్వ ర కస్తూర్భా కళాక్షేత్రంలో కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనం తరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరం మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆర్.డి.ఓ మలోల తో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయ్యా దన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస ఆశయ సాధన కోసం అమర జీవి పొట్టి శ్రీరాములు అహర్నిశలు కృషి చేశారని, ఆ మహనీయుల సేవలను మనమంతా మనసారా స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పిద్దామన్నారు. కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజా

ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలి యచేస్తున్నానన్నారు. పొట్టి శ్రీరాములు మన జిల్లా వాసులు కావడం మనకెంతో గర్వకారణ మన్నా రు. మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ అనేక పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కు ఎందరో అసువులు బాసి అమరజీవుల య్యారని, వారిలో అమరజీవి పొట్టి శ్రీరాములు ముఖ్యులన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు కె.వి. చలమయ్య ను, అమర జీవి పొట్టి శ్రీరాములుపై గేయం పాడిన కృష్ణ స్వామిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సంగీత నృత్య కార్యక్ర మాలు ఎంతో అలరించాయి. ముఖ్యంగా దింసా నృత్యం, నెల్లూరు జడ్.పి హైస్కూల్ హింది ఉపాధ్యా యు రాలు, సుధావాణి ప్రదర్శించిన ముద్దుగారే యశోధా అనే నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ప్రత్యేక కలెక్టర్ సుధాకర్, జడ్పీ సిఈఓ చిరంజీవి, డి.ఆర్.డి.ఏ, డ్వామా పి.డిలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, డి.పి.ఓ ధనలక్ష్మి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గా భవాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, డిఇఓ రమేష్, డిటిసి బి.చందర్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు సుబ్రమణ్యం, శ్రీరంగ ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు సిటీ ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్, పట్టణ అధ్యక్షుడు సుజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు తదితరులు మాలలు వేసి నివాళులర్పించారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇవ్వాలని కోరుతూ ఏపీ 67వ అవతరణ దినోత్సవం సందర్భం గా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంకు అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షులు కె.వి. చలమయ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కె.వి. చలమయ్య మాట్లాడుతూ 1956లో 23 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడి, ఈ రోజు కేవలం 13 జిల్లాలను 26 జిల్లాలుగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరుపుకోవడం తెలుగువారికి సంతోషదాయక అన్నారు. పొట్టి శ్రీరాములుకి "భారతరత్న" ఇవ్వాలని, వారి కాంస్య విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేయాలని, వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వపరంగా చేయాలనే గత ప్రభుత్వం జి.ఓ. ఇచ్చినను ఆ రోజు అధికారులు కొంతమంది పాటించడం లేదన్నారు. ఆ రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. గతంలో నవంబర్ 1వ తేదీన ఏర్పడిన భాషా ప్రయుక్త రాష్ట్రాలు మన పక్కన వున్న కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించి అధికారికంగా కార్యక్రమాలు చేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి, రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ప్రభుత్వం సెలవు దినాలుగా ప్రకటిం చాలని కోరారు. ఈ సమయంలో పొట్టి శ్రీరాములుని స్మరించుకోవడం మన ధర్మం అని, ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య సమాఖ్య సభ్యులు నగరకంటి రవీంద్రనాథ్, ఆర్.వి.శరత్, ఎస్.నాగేశ్వరరావు, రాయవరపు రామకృష్ణ, సోమిశెట్టి వెంకటరత్నం, అవోపా సభ్యులు, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో: జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎస్పీ విజయరావు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 56 రోజులు నిరాటంకంగా దీక్ష చేసిన మహనీయుడు అమరజీవి అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని, ఆయన చేసిన కృషి, దీక్ష ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే పొట్టి శ్రీరాములు అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి స్మరించు కోవాలన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, డిపిఓ, ఇతర సిబ్బంది పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ నాయకులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మరువలేమని భావితరాల కు ఆయన ఒక స్ఫూర్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించి ఆమోదం చేసి విధంగా చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,ఆర్య వైశ్య ప్రముఖులు కొండ ప్రవీణ్, దర్శి హరికృష్ణ , భావన సురేష్, కోట మధు, రాజా హజరత్ , శేషగిరిరావు, దగ్గుబాటి మురళీకృష్ణ, బిల్లుపాటి రవి, మీరా, ఎంసీ సుబ్రహ్మణ్యం, వడమాల రమేష్ . మరి కొంత మంది ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని కొనియాడారు. అనంతరం వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, బిట్ ఎంపీటీసీ తిరుపతి, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్, వైసిపి నాయకులు జబ్బర్ గడాల్సి ఎస్ డాన్ సర్దార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాళెం: పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతోనే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని బుచ్చిరెడ్డిపాలెం తహశీల్దార్ ప్రమీల కొనియాడారు. బుచ్చిరెడ్డిపాలెం తహశీల్దార్ కార్యాలయంలో మంగళ వారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా తహశీల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సుధా, కొండలరావు, వీఆర్వోలు రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కందుకూరు: ఆంధ్రప్ర దేశ్ అవతరణ దినోత్స వం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. తొలుత కందుకూ రు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు కావాలని పొట్టి శ్రీరాములు ఆమర నిరాహార దీక్ష చేసి ఆంధ్రరాష్ట్ర అవతరణకు కృషి చేశారని తెలిపారు. ఆయన ప్రాణ త్యాగం వల్లనే దేశంలో భాష ప్రాయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని వివరించారు. గతంలో మద్రాస్ ప్రావీణ్యం లో ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రం పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వలన ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ ,నగళ్ల నారయ్య, అబ్దుల్ రహీం ముప్పవరపు కిషోర్ ,మురారి శెట్టి శ్రీకాంత్, శివ పాల్గొన్నారుత

జగనన్న లే అవుట్ ను పరిశీలించిన ఆర్టీవో

విశాలాంధ్ర- నెల్లూరు: నగర పంచాయతీ అల్లూరులోని గోగుల పల్లి రోడ్డు వద్ద ఉన్న జగనన్న లేఔట్లను మంగళవారం కావలి ఆర్టీవో శీన నాయక్ పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆయన అన్నారు ఈ ఈయన వెంట తహశీల్దార్ శ్రీ రామకృష్ణ నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్ ఆర్ ఐ సుధీర్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి: కమిషనర్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు ప్రజలకు అనుదినం అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్రస్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 38/2 రమేష్ రెడ్డి నగర్ సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేసారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు.

జోరు వానలోనూ పారిశుధ్య పనులు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ, కార్యదర్శి సిబ్బంది పారిశుధ్య పనుల్లో జోరు వాన లో కూడా నీరు అగిన ప్రాంతం లో కాలువలలో అడ్డుగా వుండే వ్యర్ధాలను ప్లా స్టిక్ కవర్స్,చెత్త ను తీసి నీరు నిల్వ లేకుండా ము రికి కాలువ లో పోయే విధంగా మరియు రోడ్డు పై చెత్త పారిశుధ్య పను లు నిర్వహించారు.

నేడే పాటూరు లో ఎమ్మెల్యే ప్రసన్న పర్యటన

విశాలాంధ్ర- కోవూరు: మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బుధవారం పాటూరు పంచాయతీ లో ని పలు కాలనీలు పర్యటిస్తారని డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొనాలని తెలిపారు.

ఇళ్లలోకి వర్షపు.. మురుగు నీరు

విశాలాంధ్ర- రాపూరు: సోమవారం రాత్రి నుంచి పడుతున్న వర్షానికి రాపూరు పట్టణంలోని తోమ్మల దోడ్డి వీధి కాలు వ లో పోవాల్సిన నీరు కాలువ ద్వారా నీరు పోక మురుకు కాలువ నీరు, వర్షపు నీరు కలిసి తోమ్మల దోడ్డి వీధు ల్లో ప్రవహించి ఇండ్లలోకి పోవ దంతో నివాసులు భయాందో ళన చెందుతు పిల్లలతో ఆందోళన చెందు తున్నామని ఆవేదనతో తెలిపారు.

శనీశ్వరస్వామికి పూజలు

విశాలాంధ్ర- కోవూరు: పోతిరెడ్డిపాలెంలో వెలసి ఉన్న శనీశ్వరస్వామికి మంగళవారం పలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారులు వెంకయ్య, వినోద్ స్వాములు స్వామికి పాలాభిషేకం కర్మ ఫల పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదానం, సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

ప్రభాక ర్ రెడ్డి తల్లి అయిన వేమిరెడ్డి శ్యామలమ్మ 9వ వర్ధం తి సందర్భంగా నెల్లూ రు లోని చిల్డ్రన్స్ పార్క్ సాయిబాబా గుడి, గీతామయి వృద్ధుల ఆశ్రమం, ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్, జనహిత వాత్సల్య ఆశ్రమాలలో తమ సిబ్బంది మంగళవారం అన్నదానం చేశారు. తన సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ప్రెసిడెంట్, ఎల్.ఏ.సి, యస్.వి.టెంపుల్ కమ్ టి.టి.డి. ఇన్ఫర్మేషన్ సెంటర్, న్యూ ఢిల్లీ (అండ్ అధర్ టెంపుల్స్ ఇన్ నార్త్ ఇండియా) తో కలిసి దుస్తులు పంపిణీ చేవారు.

తహశీల్దారు కార్యాలయంతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడనం ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా వున్నామని తహశీల్దార్ హమీద్ భరోసా ఇచ్చారు. కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం అయన తోటపల్లిగూడూరు తహ శీల్దా ర్ కార్యా లయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ అల్పపీడనం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిం దన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు సంభవిం చినా ఆందోళన చెందవద్దని హమీద్ మండల ప్రజలకు సూచించారు. అంతేకాకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో వుండాలన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు హమీద్ తెలిపారు. ఈ మేరకు 24 గంటలు వీఆర్వో లు విధుల్లో వుండాలని సూచించారు. విధులకు గైర్హాజర్ అయిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హమీద్ స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్ఐ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర- కందుకూరు: మన్నేరు, పాలేరు వాగులలో అక్రమంగా ఇసుక తరలి స్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కందుకూరు రూరల్ ఎస్సై శివ నాంచరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి కోర్టు లో హాజరపరచనున్నట్లు తెలిపారు.

పట్టభద్రుల ఓట్లు నమోదు చేయాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని పట్టభద్రుల ఓట్లను వేగవంతంగా నమోదు చేయాలని టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు చింత బోయిన శివకృష్ణ యాదవ్ మంగళవారం పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విన్నవించారు. నియోజకవర్గంలో టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుల ఓట్ల నమోదు కార్యక్రమాన్ని మండల నాయకులతో కలిసి అత్యధిక ఓట్లను నమోదు చేశామని అన్నారు. మిగిలిన వారు ఎవరైనా ఓటును నమోదు చేసుకోకుంటే ఈనెల ఏడో తేదీ లోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర- తోటపల్లిగూడూరు: ఆంధ్ర రాష్ట్ర సాధన ఆమరణ నిరాహార దీక్షతో, ప్రాణాల ర్పించిన, మహా వ్యక్తి పొట్టి శ్రీరాము లు అని ఎంపీపీ ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని పురస్క రించుకొని అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. కన్వీనర్ శంకరయ్య గౌడ, ఎంపీడీఓ హేమలత ప్రసగించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి శేషమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయుసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: కార్మిక హక్కుల కోసం 103 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న ఏకైక కార్మిక సంఘం అని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ 103 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జెండాను సిపిఐ నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.మాలకొండయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయుసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ కార్మికుల రక్తం చిందించి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసే జీవోలను తీసుకొస్తుందని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం కార్మికులపై ఉందని అన్నారు. కార్మిక హక్కులకు, ఉద్యోగ భద్రతకు పెను ప్రమాదం సంభవించే విధంగా చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అందుకు ఉదాహరణ విశాఖలోని ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటుపరం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలని ఆయన మండిపడ్డారు. దారి మళ్లిన సంక్షేమ బోర్డు నిధులను తిరిగి జమ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రు 3000

లు పింఛన్ ఇవ్వాలన్నారు. సంక్షేమ బోర్డు నిధులను భవన ని ర్మాణ కార్మి కు లకు ఖర్చు చేయ కుండా వా టి ని రాష్ట్ర ముఖ్యమం త్రి తమ సంక్షేమ ఫలాల పేరుతో పక్కదారి పట్టించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు పి. బాలకోటయ్య, ఏఐటీయూసీ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందం మోహన్, సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాకుమాని రమణమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులి నాగేశ్వరరావు, అఖిలభారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) కందుకూరు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు చేవూరి దుర్గా ప్రసాద్, బొజ్జా చంద్రమోహన్, స్వర్ణకారుల సంఘం నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నీలిశెట్టి నరసయ్య పాల్గొన్నారు.

నెల్లూరు పౌరసరఫరాల సంస్థ కుంభకోణం వెయ్యి కోట్లకు పైనే

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఏపీలో ధాన్యం డబ్బుల చెల్లింపుల విషయంలో రైతులకు చాలా అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నార. నెల్లూరు టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చెందిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొలుచుకున్న తర్వాత ఆర్నెళ్లకు కూడా డబ్బులు చెల్లించడం లేదు. ఉలవపాడు మండలంలోని ఒక్క గ్రామంలోనే రూ.2 కోట్లు చెల్లించాల్సివుందని రైతులు కలెక్టరేట్ లో బైఠాయించడం నిన్న చూశాం. రైతు వెళ్లి ఆర్బీకేలో చెప్పిన వెంటనే ప్రభుత్వమే లారీ ఏర్పాటు చేసి హమాలీలను తీసుకొచ్చి ధాన్యం కొనుగోలు చేసి అకౌంట్లో డబ్బులు వేస్తున్నట్టు జగనన్న గొప్పలు చెబుతారు. ఇక్కడేమో క్షేత్రస్థాయిలో మాత్రం ఆర్నెళ్లకు కూడా డబ్బులు రావడం లేదు..ఇక హమాలీలు, కూలీలు రవాణా ఖర్చుల సంగతి దేవుడెరుగు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే రైసు మిల్లింగ్ చార్జీలే ఈ ప్రభుత్వం 247 కోట్లకు పైగా బకాయి ఉంది. సీజన్ అయిపోయి ఇప్పటికి 4 నెలలు పూర్తయింది.. రైతులకు ఇప్పటికీ జిల్లాలో రూ.39 కోట్లు చెల్లించాలని. సివిల్ సప్లయీస్ సంస్థలో మొదట 30 కోట్ల కుంభకోణమని అన్నారు కానీ..అది ఇప్పుడు 900 కోట్ల నుంచి వెయ్యి కోట్లకు దాటేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం మిలర్లకు ధాన్యం సరఫరా చేస్తే డబ్బు చెల్లించి ఉత్పత్తి చేసిన బియ్యాన్ని గోదాముల్లో స్టాక్ చేయాలి..కానీ గోదాముల్లో బియ్యం స్టాక్ కనిపించడం లేదు. ప్రభుత్వం డబ్బు చెల్లించేసినా బియ్యం మాయమైపోయినటువంటి ఆశ్చర్యకరమైన అంశాలు బయటకు వస్తున్నాయి. 900 నుంచి వెయ్యి కోట్ల విలువైన బియ్యం ఎక్కడ పెట్టారో..ఏమి చేశారో తెలియడం లేదన్నారు. వీటన్నింటి గుట్టు తేల్చాలన్నారు.

వర్సిటీ పరిధిలో పది వేల మొక్కలు నాటడమే లక్ష్యం: విఎస్‌యు విసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి యూనివర్సిటీ బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నేడు కాకుటూరులోని వర్సిటీ పరిపాలనా భవనంలో వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం. సుందరవల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జగనన్న పచ్చ తోరణం పేరుతో మొక్కలు నాటే ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, గతంలో అందులో భాగంగా వర్సిటీ ఉత్సాహంగా పాల్గొందని, 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం నింపి గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, అందులో భాగంగా రాష్ట్ర బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ వారు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మొక్కలు నాటే కార్యక్రమానికి నవంబర్ 1 నుండి శ్రీకారం చుట్టారని, ఒక్క వ్యక్తి ఒక్క మొక్క.ఒక్క భూమి అనే నినాదంతో బ్రహ్మకుమారీస్ కల్పతరు ప్రాజెక్టుతో అనుసంధానం అయి ఈ

కార్యక్రమం జరుగుతోందని, మన విశ్వవిద్యాలయం పరిధిలో 10 వేల మొక్కలు నాటి వాటి బాధ్యతలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నామని, నేడు మొదలైన ఈ కార్యక్రమాన్ని నెల్లూరు, కావలి వర్సిటీ కళాశాలలతో పాటు జిల్లాలో వర్సిటీ పరిధిలో ఉండే అన్ని అనుబంధ కళాశాలల్లో ఈ నెల 31 లోపు చేపడతారని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి పర్యావరణా భివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయా నందకుమార్ బాబు, సీడీసీ డీన్ డాక్టర్ సీ.హెచ్.విజయ, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయశంకర్, అధ్యాపకులు ఆచార్య సుజా ఎస్ నాయర్, డాక్టర్ కె. సునీత, డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ కె. విద్యాప్రభాకర్, వర్సిటీ కమ్యూనిటీ డెవలప్ మెంట్ కోఆర్డినేటర్ ఎ.జ్యోత్స్న పాల్గొన్నారు.

ఓట్ల నమోదులో అక్రమాలను అరికట్టాలని కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శాసనమండలి ఎన్నికల ఓటర్ల నమోదులో అక్రమాలు అరికట్టాలని కోరుతూ ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఏవో ద్వారా వినతి పత్రం సమర్పించారు. సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం. మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జే. వెంకమరాజు,ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్. నగేష్,తిరకాల దయాకర్ ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు. ఓట్ల నమోదులో వాలంటీర్లు పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఫారాలను పంచుతున్నారని, సర్టిఫికెట్లను సేకరించి సచివాలయాలలో వీటిని క్రోడీకరించే పని చేస్తున్నారని వీరిపై చర్యలు తీసు కోవాలని కోరారు. అధికార పార్టీ అండదండలతో కొన్ని కార్పొరేట్ యాజ మాన్యాలు బోగస్ సర్టిఫికెట్లతో ఓట్ల నమోదు చేస్తున్నారని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో ప్రైవేటు స్కూళ్లు ,కాలేజీలలో పనిచేసే టీచర్లకు కనీసం మూడు సంవత్సరాలు సర్వీస్ ఉండాలని ఆరు సంవత్సరాలు పిఎఫ్ చెల్లించి ఉండాలన్న నిబంధనలను పాటించకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి కౌంటర్ సైన్ చేయించి ఓట్ల నమోదులో అక్రమాలకు పాల్పడు తున్నారని, అలాంటి యాజమాన్యాల గుర్తింపును రద్దు చేయాలని,అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్లై చేసిన ప్రతి ఓటును వెరిఫికేషన్ చేయాలని, బిఎల్ఓలు, ప్రభుత్వ అధికారుల ద్వారానే చేయించాలని ,వాలంటీర్ల ప్రమేయం ఉండరాదని పేర్కొన్నారు. కొంతమంది అధికారులు ఫోన్లు చేసి ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆఫీసుకు తీసుకురావాలని లేకుంటే మీ ఓటు నమోదు కాదని తెలియజేస్తున్నారు. అలా కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నకిలీ సర్టిఫికెట్ల ముద్రణకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విన్నవించారు. ఓట్ల నమోదులో జరిగే అక్రమాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల అధికారికి కూడా ఈ వినతి పత్రాలను మెయిల్లో పంపించామని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఏం .మోహన్ రావు పేర్కొన్నారు.

కార్పొరేషన్‌లో ఒకరికి కారుణ్య నియామకం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జీవన భద్రత కల్పించే దిశగా కమిషనర్ హరిత మంగళవారం కారుణ్య నియామకాన్ని చేపట్టారు. పబ్లిక్ హెల్త్ విభాగంలో విధులు నిర్వహిస్తూ మరణించిన శ్రీకంతం సుబ్బారావు అనే కార్మికుని కుటుంబ సభ్యుడైన శ్రీకంతం శివకుమార్ కు కార్పొరేషన్ లో గా బాధ్యతలు కల్పిస్తూ కమిషనర్ కారుణ్య నియామక ఉత్తర్వులు అందించారు. విధి నిర్వహణలో అనునిత్యం బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని నూతన సిబ్బందికి కమిషనర్ సూచించారు.

సిద్దుని అభినందించిన నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో చిరంజీవి యువత కావలి పట్టణ అధ్యక్షుడు, జనసేన నాయకుడు సిద్ధు, పవనన్న అన్నం బండి ద్వారా కావలి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్ద నాలుగు నెలలుగా ప్రతిరోజు వంద మందికి పైగా పేదలకు భోజనం అందిస్తున్నాడు. కావలి నియోజకవర్గంలో యువత ను చైతన్య పరుస్తూ తమ హక్కులు సాధించుకోవాలని "యువత మేలుకో " అనే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మంగళవారం మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసులో సిద్దు, నాదెండ్ల మనోహర్ ను కలిశారు. ఈ కార్యక్రమాల గురించి తెలుసుకున్న నాదెండ్ల మనోహర్ సిద్దుని అభినం దించారు. ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని జనసేన అన్నీ విధాలుగా అండగా ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పని చేసే చేసేవాళ్లకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్ రెడ్డి, కాపు బలిజ నాయకుడు తోట శేషయ్య, కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, దశరదరామి రెడ్డి, సాయి, ఫణి, చక్రి పాల్గొన్నారు.

వైయస్సార్ విగ్రహానికి నివాళి

విశాలాంధ్ర- జలదంకి: జమ్మలపాలెం పంచాయతీ పరిధిలోని చర్మ కళాకారులు మంగళవారం గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీవేణి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి జగనన్నను అందించారని, జగనన్న ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొనియాడారు. మళ్లీ కూడా ముఖ్యమంత్రిగా జగనన్న రావాలని ఆకాంక్షించారు.

సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి: డ్వామా పీడీ

విశాలాంధ్ర- బిట్రగుంట: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు బోగోలు మండలంలోని అన్ని గ్రామ సచి వాలయాలలో అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు బోగోలు మండల ప్రత్యేక అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుడు వెంకట్రావు మంగళవారం బోగోలు లో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం బోగోలులో 10.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, రాబోవు మూడు రోజులపాటు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారు లందరూఅప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు అందిం చేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల తహశీల్దార్ ఆనాటి లక్ష్మీనారాయణ తోపాటు అందరూ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- విపత్తు నిర్వహణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- కమిషనర్ హరిత

విశాలాంధ్ర - నెల్లూరు (కార్పొరేషన్): నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు నగర పాలక సంస్థ సిద్ధంగా ఉందని కమిషనర్ హరిత తెలిపారు. భారీ వర్షాలకు నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రధాన డ్రైను మార్గాలు, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు, అండర్ బ్రిడ్జ్ ల పరిస్థితిని అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ భారీ వర్షాల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతి పదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు కార్పొరేషన్ కార్యా లయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నామని తెలిపా రు. సమస్యలువున్న వారు 18004251113, 0861 230 1541 నెంబర్లకు సమాచారం అందించి తగిన సహాయం పొందాలని కమిషనర్ తెలిపారు. రహదారులు, రోడ్లు, అండర్ బ్రిడ్జ్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవ కుం డా ఎప్పటి కప్పు డు మోటార్ల ద్వారా తోడి వేస్తు న్నామని తెలిపారు. ముఖ్యం గా పాదచారులు, వాహ న చోదకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాలలో అధికా రులు పర్యవేక్షిస్తు న్నారని కమిషనర్ వెల్లడించారు. వాతా వరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షాల సమీపంలో నిలవడం, విద్యుత్ స్థంబాలను తాకడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కమిషనర్ సూచించారు. వరద నీరు పెరుగు తున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ సూచించిన టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

వర్షాలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర- ముత్తుకూరు: భారీ వర్షాలు కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ మనోహర్ బాబు మంగళవారం తెలిపారు. అల్ప పీడనం కారణంగా రెండు రోజులుగా మండలంలో వర్షాలు పడుతున్నాయని, అందువల్ల గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తహశీల్దార్ రూములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామాల్లోనే ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని మండల కేంద్రానికి తెలియజేయాలని ఆయన సూచించారు. భారీ వర్షాలు పడితే ప్రజలను సురక్షిత ప్రాంతాలు తరలించేందుకు ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

మనుబోలులో వర్షం- రైతుల్లో హర్షం

విశాలాంధ్ర- మనుబోలు: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మనుబోలు మండల వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి నుండి మనుబోలు లో జోరు వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ మొదలు కానుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వాతావరణ శాఖ మూడు రోజులపాటు వర్షం కురిసే అవకాశం ఉందని తెలుపు తోంది. ఎడ తెరిపిలేని వర్షం కురవడంతో ప్రజాజీవనం ఎక్కడికి అక్కడ స్తంభించింది. ముఖ్యంగా మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు తమ పనులను వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు రోజులు పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలప డంతో పాటులోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచి స్తున్నారు. ముఖ్యంగా వాగులు, వంకలు,దగ్గర్లో నివాసాలు ఉండే నిరు పేదలు అప్రమత్తంగా ఉండాలని మండల ఉన్నత అధికారులు సూచనలు చేస్తున్నారు. ఇదిలా వుండగా గ్రామాల్లో రోడ్లు చిత్తడి చిత్తడిగా మారి పలువురు తీవ్ర ఇబ్బందు లు పడ్డారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనం సాధకులు పాదచారులు గుంతలు మిట్టలు తెలియక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి వేళల్లో ప్రయాణాలు ఇబ్బందికరంగా మారాయి. ఏది ఏమైనా వ్యవసాయ సీజన్ సమయానికి వర్షం పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్మి నరసింహస్వామి పవిత్రోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలంలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ పవిత్రోత్సవాల కరపత్రా లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే సూచనలు, సలహాలతో గురువారం నుండి ఆదివారం వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పవిత్రోత్సవాలు ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరిం చారు. ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాదికారి , ట్రస్టుబోర్డు సభ్యులు, ఆలయ పండితులు ఉత్స వాలకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఆహ్వానిం చారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు ఘనంగా సంప్రదాయంగా నిర్వ హించాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యనిర్వహణాధి వి.గిరికృష్ణ , ధర్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్ కుమార్, నెట్టం రఘు రామయ్య, పామూరు మల్లికార్జున రెడ్డి, రాపురు అంజయ్య, మడపాకుల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోటి ప్రసన్న లక్ష్మి , ఇండ్ల లక్ష్మమ్మ, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వైద్యాధికారి

విశాలాంధ్ర- ఉలవపాడు: ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులు ఎమ్మెల్యేను మానుగుంట మహీధర రెడ్డిని వారి ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆసు పత్రిలో నూతనంగా చేరిన డాక్టర్లను ఇంఛార్జి వైద్యాధికారి సతీష్ ఎమ్మెల్యేకి పరిచయం చేశారు. గత రెండు నెలల నుండి ఆసుపత్రిలో కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్స్ జరుగుతూ ఉండడం శుభ పరిణామం అని, రాబోయే రోజుల్లో సాధారణ శస్త్ర చికిత్సలు కూడా ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం లో జరిగేలా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గర్భవతులకు సంబంధించి అవసరం అయిన సిటిజి మిషను గురించి ఎమ్మెల్యేకి తెలపగా గతం లో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి మిషన్ అందించామని, త్వరలో ఉలవపాడు ఆసుపత్రికి కూడా మిషన్ అందిస్తామన్నారు. గర్భవతులు స్కానింగ్ విషయం లో ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యేకి తెలపగా వెంటనే నెల్లూరు జిల్లా డిసిహెచ్ఎస్ రమేష్‌తో ఫోన్ లో మాట్లాడి త్వరలో కావలి నుండి స్కానింగ్ మిషన్ ఉలవపాడు ఆసుపత్రికి ఇప్పించమని కోరారు.ఎమ్మెల్యే ఇచ్చిన ప్రోత్సాహంతో మరింత కష్టపడి ఉలవపాడు ఆసుపత్రిని అగ్రస్థానం లో నిలుపుతామని వైద్యులు ఎమ్మెల్యే కి చెప్పారు. వైద్యులు సతీష్, శివానంద్, మహేష్, హర్షవర్ధన్ రెడ్డి, ఐశ్వర్య పాల్గొన్నారు.

జలదంకిలో 74.1మిల్లీమీటర్ల వర్షపాతం

విశాలాంధ్ర -జలదంకి: మంగళవారం మండలంలో 74.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఒక్కరోజులో ఎక్కువ మోతాదులో వర్షపాతం నమోదు కావడంతో నారు మడలు నీట మునిగాయి. కొంతమంది రైతన్నలు బోర్ల కింద ముందుగా నారు మడులు పోసుకోగా, రెండు మూడు రోజుల నుంచి కాలువలకు సోమశిల జలాలు విడుదల చేయడంతో ఎక్కువమంది రైతన్నలు ఆదివారం నుంచి విత్తనాలను నారు మడులలో చల్లడం మొదలుపెట్టారు.

విద్యుత్ షాక్ తో రెండు గేదెలు మృతి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం బద్వేలు క్రాస్ రోడ్ సమీపంలోని సంగమేశ్వర ఆలయం ప్రాంగణంలో విద్యుత్ షాక్ గురై రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది స్థానికులు కథనం మేరకు.. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో షాకకు గురై అక్కడక్కడ మృతి చెందినట్లు తెలిపారు .పాడి రైతుకు నష్టపరహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కేవలం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. సుమారు రెండు బర్రెల లక్ష రూపాయల వరకు ఉంటుందని పాడి రైతు పేర్కొన్నారు. తరచు బర్రెలు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు నిర్లక్ష్యంగా అనడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

నగర మేయర్‌తో ఏఎంసీ చైర్మన్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర మేయ ర్ పొట్లూరు స్రవంతితో నూతన ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబా బు మంగళవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మేయర్ దంప తులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం మేయర్ పొట్లూరి స్రవంతి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు ను అభినందించి సత్కరించారు. మార్కెటింగ్ కమిటీని మరింత అభివృద్ధి పథం లో నడిపించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు మన్నేపల్లి రఘు, ఖాదర్ బాష పాల్గొన్నారు.

గిరీష్ కుమార్ మృతి పై బంధుమిత్రుల అనుమానాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గిరీష్‌కుమార్ మృతిపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని బంధు వులు డిమాండు చేశారు. ఇటీవల గాంధీ నగర్ రహ దారిలో దాడికి గురైన వైసీపీ నేత హరి కుమార్‌కు గిరీష్‌కుమార్ అత్యంత సన్నిహి తుడు కావడం గమనార్హం. టీడీపి నేత తిరుమల నాయుడు పై జరిగిన దాడి ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న గిరీష్ కుమార్ రెండు హత్య కేసుల్లో ఆరోపణలు ఎదు ర్కొంటున్నాడు. గిరీష్ కుమార్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షిం చాలని బంధుమిత్రులు కోరుతున్నారు.సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి అన్ని కోణాల్లో జిల్లా పోలీస్ అధికారులు విచారణ జరుపు తున్నారు. సీసీ కెమెరాలు, ఫోన్ లొకేషన్, బంధుమిత్రులు వ్యక్తం చేసిన అనుమా నాలు ఆధారంగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగో లు మండల కేంద్రంలోని మండ ల ప్రజా పరిషత్ ,తహశీ ల్దార్ కార్యాలయాలలో మంగళ వారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చారు. మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో ఆర్ గోవిందరావు, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆయా కార్యా లయాల సిబ్బందితో కలిసి పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ముత్తుకూరు: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాము లు చిత్రపటానికి స్థానిక ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెంచురామయ్య పూలమాలవేసి నివాళులర్పిం చారు. ప్రముఖ కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి జన్మదినోత్సవం కూడా ఇదే రోజు కావడంతో ఆయన చిత్రపటాన్నికి కూడా చెంచు రామయ్య పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీడీవో ప్రత్యూష పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక వైసిపి కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా మంగళ వారం జరిగింది. కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆత్మ త్యాగం చేశారని కొనియాడారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్ బిట్1 ఎంపీటీసీ తిరుపతి వైసిపి నాయకులు జబ్బార్ ఎస్ దాని సర్దార్, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా సత్యనారాయణ వ్రతం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మ ద్దుల మడుగు సమీపంలో వెలసిన మహా విష్ణువు, అయ్యప్పస్వామి దేవా లయం లో కార్తిక మాసం కార్తిక దీపారా ధన తో పాటు, గోత్రనామాలు, వివిధ ప్రత్యేక పూజలు, అభిషేకాలు మాసం అంతా నిర్వహిస్తు న్నారు. అయ్యప్ప స్వామి మండల దీక్షలకు మాలాధరణకార్య క్రమములు కార్తిక మాసం మొ దలు డిసెంబర్ 5 వరకు మాలా దీక్ష ధానిన స్వాములకు 41 రోజు నిత్యం మధ్యాహ్నం అన్న దానం దాత ల దాతృత్వం తో నిర్వహిస్తున్నారు. మంగళవారం కోటి సోమవారం సందర్భంగా సామూహిక సత్య నారాయణ వ్రతం అత్యంత వైభవంగా అం గరంగ వైభవంగా వేద పండితు లు నాగరాజు స్వామి,ఆలయ ప్రధాన అర్చకులు హర్షా స్వామి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. కన్నుల విందుగా భక్తులు తిలకించారు. కోటిసోమ వారం(కార్తిక మాసంలో) మంగళవారం అన్న దాత పాలవల్లి లక్ష్మీనారాయణ-రేణుకా కుటుంబ సభ్యులతో స్వాము లకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చెరకు పంటకు సబ్సిడీ విత్తనాలు.. కట్టింగ్ యంత్రాలకు రాయితీ ఇప్పించాలి

మంత్రి కాకాణికి చెరకు రైతుల వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చెరకు పంట విత్తనానికి 50 శాతం రాయితీ, చెరకు కట్టింగ్ యంత్రాలకు 75 శాతం రాయితీ ప్రభుత్వం ద్వారా అందించాలని కోరుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం పంపామని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వాణిజ్య పంటలలో చెరకు ప్రధానమైందని, వేల మంది రైతులు చెరకు పంట సాగు చేస్తున్నారని, గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా ఆ పంట విస్తీర్ణం తగ్గిపోయిందని, చక్కెర పరిశ్రమపై రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగు వ్యయం పెరగటం, చెరకు కట్టింగ్ కూలీల కొరత, యాంత్రీకరణ పరికరాలు అందు బాటులో లేక పోవడంతో పాటు గిట్టుబాటు ధరలేక చెరకు రైతులు నష్టాల పాలవు తున్నారన్నారు. పరిశ్రమ సైతం నష్టాల ఊబిలో కూరుకుపోయిందని పలు ఫ్యాక్టరీలు మూసివేతకు గురయ్యాయన్నారు. ఈ పరిస్థితులలో చెరకు రైతుల పై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు విత్తన రాయితీ 50 శాతం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం రైతులు 'ఒంటి కన్ను ముచ్చ' ల‌ద్వారా పెంచిన నారును వాడుతున్నారని చెరకు రైతులను దృష్టిలో వుంచుకుని 50 శాతం రాయితీ కన్ను ముచ్చలతో పెంచిన చెరకు విత్తనాన్ని రైతాంగానికి సరఫరా చేసేందుకు, చెరకు కట్టింగుకు అవసరమైన యంత్రాలు, రైతాంగానికి 75 శాతం రాయితీపై అందించాలని కోరుతున్నామన్నారు. చెరకు పంట ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతి టన్నుకు సుమారు 300 రూపా యలకు పైగా టాక్సుల రూపంలో ఆదాయం వస్తోందని, ఈ స్థితిలో చెరకు పంట విస్తీర్ణం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నామన్నారు. చెరకు సాగు పెంపు, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు రైతు ప్రతినిధులు, ఫ్యాక్టరీల యాజమాన్య ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు.

కలేజా ఉన్న నాయకుడు కడివేటి

- యువ నేతపై మండల వ్యాప్తంగా ప్రశంసలు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి కలేజా వున్న నాయకుడుగా గ్రామరాజకీ యా ల్లో ఎదుగుతూ వస్తున్నారు. ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి గ్రామంలో ఎప్పటి నుండో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా నిరుపేదల సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నారు. మంత్రి కాకణి చొరవతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. పంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల కాలంలో డ్రైనేజీ ,పరిశుద్ధం, రోడ్లు, తదితర కార్యక్రమాలపై స్పందించారు. మండల వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను మంత్రి ఆదేశాల మేరకు దగ్గరుండి పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా మంత్రి ఆదేశాల మేరకు మనుబోలు గ్రామంలో తన అనుచరులతో కలిసి గడపగడపకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తీసుకెళ్లారు. మనుబోలులో త్వరలో జరగనున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రణాళికలో విజయవంతం చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. మండలంలో వైసీపీ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాల్లో యువనేత చురుగ్గా చేపడుతూ శభాష్ అని పించుకుంటున్నారు.

కల్యాణ కట్ట వద్ద హుండీ పెట్టొద్దు

- నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలగురుస్వామి

విశాలాంధ్ర - కావలి : తిరుమలలో కల్యాణకట్ట వద్ద హుండీ పెట్టి కె.కె.టి.నాయీ బ్రాహ్మణులు పొట్ట కొట్టొద్దని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో బతుకు బండిలాక్కొస్తున్న కె.కె.టి. నాయీ బ్రాహ్మణ సోదరుల న్యాయమైన కోర్కెలు తీర్చకుండా వాళ్ళని ఉక్కు పాదంతో తొక్కొద్ద న్నారు. వాళ్ళకి ఉద్యోగ భద్రత లేకుండా, పర్మనెంట్ చేయకుండా, హుండీ ఎలా పెడతారు? అని ప్రశ్నించారు. తిరుమలకు చైర్మన్ గా వెళ్లిన యానాదయ్య మనవాళ్ళకి ఏమి న్యాయం చేశారో చెప్పండి? అని ప్రశ్నించారు. భక్తులు హుండీలో డబ్బులు వెయ్యమని క్షురకులే చెప్పాలని అంటున్నారని, వాళ్ళ గొంతుకోసే నిర్ణయాన్ని మీరెలా సమర్ధించారు? అని ప్రశ్నించారు. కల్యాణకట్ట దగ్గర సీసీ కెమెరాలు ఉంటాయి, భక్తులు డబ్బులు ఇవ్వొద్దు అని బోర్డ్స్ ఉంటాయి. ఐనా వాళ్ళకి తోచింది ఐదో, పదో ఇస్తారు. తీసుకుంటే తప్పేంటి? అని ప్రశ్నించారు. భక్తుల దగ్గర బలవంతంగా డబ్బులు తీసుకుంటే తప్పు అవుతుంది. భక్తుడు పిర్యాదు చేస్తే అలాంటి వాళ్ళమీద చర్యలు తీసుకోవడంలో తప్పులేదని అన్నారు. కొండ మీద చాలా రకాల అవినీతి జరుగుతుంది అని జనాలు చెబుతున్నారు. టీటీడీ చైర్మన్, ఈవో వాటి మీద దృష్టి పెడితే బాగుంటుందన్నారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా పొట్టకూటి కోసం పాకులాడే కె.కె.టి.నాయీ బ్రాహ్మణులు మీద ప్రతాపం చూపించి వాళ్ళ పొట్టకొట్టొద్దని అన్నారు. మీకు చేతనైతే న్యాయం చెయ్యండి, చెయ్యలేకపోతే మౌనంగా ఉండండి.. అంతే గాని వాళ్ళ గొంతు కోసి కుల ద్రోహిగా మిగిలి పోవద్దని ఆయన అన్నారు.

3న గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-జలదంకి: ఈ నెల 3వ తేదీ సోమవరప్పాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో శ్రీధర్ బాబు తెలిపారు. 6,7 తేదీలలో జమ్మలపాలెం సచివాలయం పరిధిలో గడప, గడపకు కార్యక్రమం జరుగు తుందన్నారు. 8,9 తేదీలలో జలదంకి సచివాలయాల పరిధిలో గడపగడపకు నిర్వహిస్తామన్నారు. సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామ ల పరిధిలోని ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

మందుబాబులకు అడ్డాగా రోళ్లపాడు రోడ్డు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని వలేటివారిపాలెం నుండి రోళ్ళపాడు పోయే గ్రావెల్ రోడ్డు మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి సమయాలలో వలేటివారిపాలెం నుండి రోళ్లపాడు పోవాలంటే మందు బాబులతో చాలా ఇబ్బందిగా మరియు భయంగా ఉందని రోళ్లపాడు గ్రామస్తులు తెలుపుతున్నారు అదేవిదంగా జగనన్న పచ్చతోరణం కింద రోళ్లపాడు రోడ్డు కి ఇరువైపుల మొక్కలు నాటి ఆమొక్కలకి ఇనుప ట్రీగాడ్స్ వేయడం జరిగింది. ఇదే అదునుగా మందుబాబులు ఆ ట్రీగాడ్స్ ను దొంగతనంగా తీసుకొని పోయి అమ్ముకొని మందుకు ఉపయోగిస్తున్నట్లు సమాచారం ఆ ట్రీగాడ్స్ తీసుకొని పోయే దొంగలు ఎవరికైనా తెలిస్తే వారి సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని వారికి 5000రూపాయలు బహుమతి గా ఇస్తామని రోళ్లపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలియజేస్తున్నారు.ఎవరికైనా సమాచారం తెలిస్తే 9666221780. ఈ ఫోన్ నెంబర్ కి తెలియజేయగలరని తెలిపారు ప్రతి రోజూ ఉదయం మరియు సాయంత్రం పర్యవేక్షి స్తు న్నప్పటికీ రాత్రి సమయంలో మందు బాబులు ఇనుప ట్రీగాడ్స్ తీసుకొని పోతున్నారు పోలీసు లు ఈ ఘటన పై పరిశీలించి పర్య వేక్షించి ట్రీగాడ్స్ తీసుకొనిపోయే వారిపై చర్యలు తీసుకోవాలని రోళ్లపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి కోరుతున్నారు.

పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలంలో మహిళా మావోయిస్టు రామోజు రాజేశ్వరి అలియాస్ దేవక్కఏలక్ష్మి (59) లొంగి పోయారు. రామోజు రాజేశ్వరి అలియాస్ దేవక్కఏలక్ష్మి పై 4 లక్షల రూపాయల రివార్డు ప్రభుత్వం ప్రకటించి వుంది. పాత తూర్పుగోదావరి జిల్లా ఎర్రవరం దళంలో ఏరియా కమిటీ సభ్యురాలుగా, సిపిఐ ఎంఎల్ పిడబ్ల్యుజి (మావోయిస్టు)తూర్పు డివిసి (పాత తూర్పు గోదావరి జిల్లా)తదితర ప్రాంతాలలో రాజేశ్వరి పనిచేసింది. రాజేశ్వరి స్వగ్రామం తాడికొండ పాత గుంటూరు మండలం. రాజమండ్రి, విశాఖ జిల్లా లలో డెన్ కీపర్ గా వుంటూ మావోయిస్టుల మీటింగ్ లకు,ఆర్థిక అవసరాలకు,వైద్య అవసరాలకు తోడ్పాటు, రాజేశ్వరి ఆశ్రయం అందించారు. 1984 లో మావోయిస్టు భావాలకు ప్రభావితం అయి తన ఇద్దరి పిల్లల్ని హాస్టల్ లో వదిలి అజ్ఞాతం లోకి వెళ్ళిపోయింది. 15-12-1987 లో భారీగా ఆయుధాలు కలిగి వుండగా రాజేశ్వరితో పాటు మరో ఐదుగురుని అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు కాకినాడ 2 టవున్ పోలీసులు తరలించారు. గుర్తేడు ప్రాంతం లో(తూర్పు గోదావరి అటవీ ప్రాంతం) 8 ఐఏఎస్ అధికారులు ను కిడ్నాప్ చేసి వారిని విడిచి పెట్టాలంటే జైల్లో ఉన్న రాజేశ్వరి తో పాటు ఇంకో ఆరుగురిని వదిలి పెట్టాలని డిమాండ్ తో రాజేశ్వరి ని మిగతా ఆరుగురిని విడిపించి నక్సల్స్ తీసుకెళ్లారు. తర్వాత బస్సులు తగల పెట్టడం తో పాటు అనేక కేసుల్లో వున్న రాజేశ్వరి పై తూర్పు గోదావరి, ఏజన్సీ ఏరియాలో అడ్డ తీగల, గండవరం తదితర పోలీసు స్టేషన్ లలో 10 క్రిమినల్ కేసులు వున్నాయి. మూడు కారణాల వల్ల రాజేశ్వరి లొంగిపోయినట్టు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. 2018 లో భర్త మరణంతో తీవ్రంగా కుంగుబాటు కు గురయ్యారు. తనతో పని చేసిన క్యాడర్లో చాలా మంది ఇప్పటికే లొంగిపోవడం ఒక కారణం. వయసు రీత్యా, ఆరోగ్య కారణాల రీత్యా పోలీసుల ముందు రాజేశ్వరి లొంగిపోయినట్టు జిల్లా ఎస్పీ విజయారావు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి రాజేశ్వర్ కి ఆమెన పై ఉన్న నగదు రివార్డు నాలుగు లక్షల రూపాయలతో పాటు చట్టపరంగా వచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా ఎస్పీ విజయరావు పేర్కొన్నారు.

చంద్రమోహన్ రెడ్డి చొరవ

పంట కాలువ రక్షణతో రైతుల్లో హర్షం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమణ నుంచి పంట కాలువను టీడీపీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చొరవతో రక్షించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు రూరల్ మండలం అల్లిపురం గ్రామ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న లేఔట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు హైకోర్టు ఆదేశాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దాదాపు 50 వేల ఎకరాల పంట భూములకు నీళ్లు అందించే ఇరిగేషన్ పంట కాలువలను ఆక్రమించి లేఔట్లు వేయడమే కాకుండా రైతుల కోసం నీటి పారుదల వ్యవస్థ బాగుపడాలని పోరాటాలు చేస్తున్న నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అభియోగాలు మోపుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్న ప్రచారం అటు తిరిగి ఇటు తిరిగి చంద్రమోహన్ రెడ్డి చెవిలో పడడంతో ఆయనే స్వయంగా రంగంలోకి దిగాడు ఆయన అనుచరులతో హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి కోర్టు ద్వారా పంట కాలువలను రక్షించేం దుకు 50,000 ఎకరాలు బీడు భూముల మారకుండా పిటీషనర్ ని దగ్గర పెట్టుకుని పంట కాలువలను కొలవాలని జిల్లా అధికారు లకు ఆదేశాలు తెచ్చాడు. జిల్లా సర్వే అధికారులు ఇరిగేషన్ అధికారులు పిటిషనర్ కు నోటీసులు ఇచ్చి పంట కాలువలను కొలవడంతో అక్కడ లేఅవుట్ రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమణ బయట పడింది. తదనం తరం వ్యాపా రులు సోమిరెడ్డిని దర్శించు కోవాలని నానా ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీపీ నాయకులతో అందరితో సంప్రదిస్తూ ఈ గండం నుండి బయట వేసేవాళ్లు ఎవరా అని వెతుకుతున్నారని సమాచారం. ఎట్టకేలకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవ తో పంట కాలువలను రక్షింప పడడం రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ఇటీవల భారీ స్థాయిలో లేఔట్లు వేస్తున్నారని ఎక్కడ అప్రూవల్ లేకపోవడం నిబంధనలు పాటించకపోవడం అధికారులు సైతం వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం తో అక్కడి ప్రజలు రాజకీయ నాయకులు అధి కారులు కుమ్మక్కై డబ్బులు సంపాదించుకునేందుకు ప్రభుత్వాలను మోసం చేస్తున్నారని బాహాటంగానే అను కుంటున్నారు.

స్విమ్స్ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ కు ఉత్తమ పరిశోధక అవార్డు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం నందు పి.జి డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్. పృథ్వీరాజ్ కారుమూరి కి ఉత్తమ పరిశోధక అవార్డు వచ్చినందుకు స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్. బి వెంగమ్మ అభినందించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాధిపతి డాక్టర్. వెంకటరామి రెడ్డి ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం ఎంసిహెచ్ రెసిడెంట్ డాక్టర్. పృథ్వి రాజ్ , క్లోమ గ్రంధి వ్యాధుల మీద చేసిన పరిశోధనను, అక్టోబర్ 13 నుండి 15 వ తేదీ వరకు కొల్ కత్తా లో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి వార్షిక సదస్సు లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పరిశోధనగా ఎంపిక చేయడం జరిగిందిని డాక్టర్.వెంకటరామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్. పృథ్వీరాజ్‌ని స్విమ్స్ డీన్ డాక్టర్.అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్.శ్రీధర్ బాబు, ఆర్.ఎం.వో డాక్టర్.కోటిరెడ్డి, ,సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగపు వైద్యులు అన్ని విభాగాల వైద్యులు అభినందనలు తెలిపారు.

CHANGE OF SURNAME

I, POONURU SRAVANANANDA REDDY (Old Name) son of PUNURU KOTA REDDY, resident of D.No.5-8-40/A, Puchalapallivari Street, Kavali Town, SPSR Nellore District, is hereby declared that I have changed my name as

PUNURU SRAVANANANDA REDDY

(New Name)

hereafter call all purpose in future